01ATP19F_01ATP19F.qxd 19-10-2025 PM 11:07 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 20 అక్టోబర్ 2025 | పేజీలు : 04


# రాయలసీమకు మణిహారం ఎస్.డి.జి.ఎస్. విద్యాసంస్థలు



ఎస్ డి జి ఎస్ కళాశాల

❖ ఐఏఎస్.. ఐపీఎస్‌లకు పుట్టినిల్లు



కలెక్టర్ శ్యాంప్రసాద్ తో కళాశాల కమిటీ ప్రతినిధులు

**హిందూపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త**

దశాబ్దాలుగా రాయలసీమ చరిత్రలోనే ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థగా గుర్తింపు పొందింది హిందూపురం ఎస్ డి జి ఎస్ కళాశాల. విద్యా రంగానికే మణి హారంగా వెలుగొందుతున్న ఈ సరస్వతీ నిలయం లో చదువుకున్న విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఎమ్మెల్యేలు గా రాణిస్తుండగా మరికొందరు అనేక ప్రముఖ రంగాల్లో దేశ విదేశాల్లో పేరు ప్రఖ్యాతలు పొందారు. 1965వ సంవత్సరంలో స్థాపించబడిన ఎస్.డి.జి.యస్ విద్యా సంస్థ ఆర్థిక సామాజికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ప్రారంభం నుండి ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిలో విద్యా కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తూ, అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుకి భద్రమైన బాట వేసింది. 1988వ సంవత్సరంలో వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పేరుతో ఎంబీఏ కళాశాల స్థాపించబడింది. ఇది వాణిజ్య విద్యారంగంలో విద్యార్థులకు నూతన అవకాశాలను కల్పించడంలో విశేషపాత్ర పోషిస్తోంది. ఇది రాయలసీమలో మొట్టమొదటి ప్రైవేట్ సంస్థ. అలాగే 2015లో స్థాపించబడిన శ్రీ వాసవి వినర్స్ స్కూల్, ప్రాథమిక స్థాయిలో విద్యను నూతన తరహాలో అందిస్తూ, చిన్నారుల భావితరాలకు బలమైన విద్యా పునాది వేస్తోంది. ఎస్ డి జి ఎస్ విద్యా సంస్థలు ప్రస్తుతం.. నాక్ బి ప్లస్ గ్రేడ్‌ను సొంతం చేసుకుని సత్తా చాటాయి. ఈ విద్యా సంస్థలు జైత్రయాత్ర సాగించడంలో కళాశాల కమిటీ అధ్యక్షులు రేవూరు చంద్ర మోహన్, కార్యదర్శి బైసాని రామ్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ దాసా గంగాధర్, ఉపాధ్యక్షులు దాసా సురేష్, కోశాధికారి కె యస్ నందకిషోర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా ప్రతి విద్యా విభాగానికి నిపుణులైన ప్రిన్సిపాల్‌లు విద్యా ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.డి.జి.ఎస్ ఘనమైన వైభవాన్ని తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు ఎన్.సి.సి., ఎన్ఎస్ఎస్, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం వంటి రంగాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలు, దేశభక్తిని విద్యార్థుల్లో పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. యోగా, ప్రాణాయామం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ తరహా అందిస్తున్నారు. కాగా సీబీఎస్ఈ పాఠశాల నూతన విద్యా విధానం అందించడం, విద్యార్థుల్లో సేవారంగం అలవర్చేందుకు తరచూ రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, స్వచ్ఛతాహీ సేవా ఉద్యమాలు, హరిత హారం కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరితో శభాష్ అని ప్రశంసలు అందుకుంటున్నారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో రాణిస్తున్నారు. ప్రతి ఏటా విద్యార్థులు సౌత్ జోన్ క్రీడల పోటీలకు ఎంపికవుతూ ప్రతిభ చూపుతున్నారు. కళాశాల ఆవరణలో ఇండోర్ స్టేడియం, బాస్కెట్‌బాల్ కోర్ట్, 400 మీటర్ల ట్రాక్ ఏర్పాటు చేసి అటు విద్యారంగమే కాకుండా ఇటు క్రీడారంగం లో కూడా ఎస్ డి జి ఎస్ విద్యాసంస్థలు ఘన కీర్తిని సాధిస్తున్నాయి.

## ప్రజలందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి







**పుట్టపర్తి,(కలెక్టరేట్ ), అక్టోబరు 19, ప్రభాతవార్త**

దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని జిల్లా మంత్రులు ఎస్.సవితమ్మ, సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా, విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా దీపావళి పర్వదినాన్ని అభివర్ణించారు. మతాబులు, చిచ్చుబుడ్లు, కాకరవత్తులు వెలుగులతో జిల్లాలో ప్రతి ఇంట శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. భారతీయ పురాణాల ప్రకారం లోకకంటకుడైన నరకాసురుడనే రాక్షసుని సంహరించిన ఆనందంలో, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా... చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా దివ్య వెలుగుల దీపాలను వెలిగిస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ ఈ దీపావళి పండుగ జరుపుకుంటారన్నారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


సత్యసాయిబాబా అవతార ప్రకటన చేసింది ఉరవకొండలోనే..! 4 >>

ప్రైవేట్ మెడికల్ కళాశాలల విధానాన్ని వ్యతిరేకిద్దాం

పోలీసు అమర వీరుల వారోత్సవాలు విజయవంతం చేయండి










# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

### - త్వరలో మరో మూడు సబ్ స్టేషన్ల నిర్మాణంకు భూమి పూజ - మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**పెనుకొండ అక్టోబర్ 19 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. ఆదివారం పట్టణంలో ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందజేసిన తదానంతరం జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. రైతులకు కరెంటు కష్టాలు రానివ్వమని అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు ట్రాన్స్ఫార్మర్లు వచ్చేలా చూస్తామన్నారు . కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 475 ట్రాన్స్ఫార్మర్లు రైతుకు అందజేశామని తెలిపారు. త్వరలో మరిన్ని ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామన్నారు.వ్యవసాయంలో రైతులకు కరెంటు కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందన్నారు. గత కొన్ని రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి మంజూరు చేశామన్నారు. గతంలో ట్రాన్స్ ఫార్మర్ల కోసం రైతులు సంవత్సరాల తరబడి విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి చూశారన్నారు. కేవలం వైసీపీ సానుభూతి పరులకు మాత్రమే ట్రాన్స్ ఫార్మర్లు వచ్చేలా అప్పుడున్న నాయకులు ఒత్తిడి తెచ్చారన్నారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలు చూడకుండా ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి ట్రాన్స్ ఫార్మర్లు ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారన్నారు. ఇంకా విద్యుత్ పరికరాలు అవసరమైన వాటిని సకాలంలో అందించాలన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు కూడా క్రమ సంఖ్య ఆధారంగా ఇవ్వాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలుపరుస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు రైతులు చాలా ఇబ్బంది పడ్డారని డ్రిప్పులు మరియు స్ప్రింక్లర్లు కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో ఇప్పటికే రెండు సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేశామని, త్వరలో మరో మూడు సబ్స్టేషన్ నిర్మాణంకు భూమి పూజ కూడా చేస్తామన్నారు. నిరుద్యోగ నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు వైజాగ్ లో గూగుల్ హబ్ రావడంతో ప్రపంచ దేశాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని గూగుల్ హబ్ 1,33,000 కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడి పెడుతుందన్నారు దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో 9సార్లు కరెంటు చార్జీలు పెంచారని కూటమి ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ సబ్సిడీ సోలార్ రూఫ్ టాప్ ను ఉపయోగించుకుని పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సంపత్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులు కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీసు అమర వీరుల వారోత్సవాలు విజయవంతం చేయండి

### ఈనెల 21 నుండి 31 వ తేదీ వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైన జిల్లా పోలీసుశాఖ జిల్లా ఎస్పీ పి.జగదీష్



జిల్లా ఎస్పీ పి. జగదీష్

**అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రతీ ఏటా పోలీసు అమరులను స్మరించుకుంటూ నిర్వహించే పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈనెల 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పి.జగదీష్ తెలిపారు. అమరులైన పోలీసులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘన ంగా నిర్వహించేలా జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఈనెల 21 వ తేదీ నుండి 31 వరకు జిల్లా వ్యాప్త ంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు. 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్క సారిగా మన సీఆర్‌పీఎఫ్ జవాన్‌లపై విరుచుకుపడ్డారు. సంఖ్యా బలం తక్కువగా ఉన్నప్పటికీ భారత్ జవాన్‌లు ఆత్మ స్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. దేశం కోసం అసువులు బాశారు. ఈ ఘటన పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమర వీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు.ఈనెల 21 న స్థానిక పోలీసు అమర వీరుల స్థూప వద్ద జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం నిర్వహించనున్నారు.

దేశ వ్యాప్తంగా మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పాటు విధి నిర్వహ ణలో భాగంగా అల్లర్లు, అలజడుల్లో కీలక విధులు నిర్వర్తించి ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరిం చుకుంటూ నివాళులు అర్పించను న్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరు లకు శ్రద్ధాంజలి ఘటించను న్నారు.ఈనెల 22 నుండి 30 వ తేదీ వరకు పోలీసు పోలీసు అమరుల గ్రామాలు/పట్టణాలు సందర్శిం చనున్నారు. వారు చదివిన పాఠశాలలకు వెళ్లి అమరుల ఫోటోలు పెట్టుకునేలా సూచిండం... ఆ గ్రామం లో ఏదైనా రోడ్డు, తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనలి వ్వడం అమరుల ఫోటోలకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం వారి సేవలను కొనియాడనున్నారు. ఈనెల 24 నుండి 27 వరకు చర్చావేదికలు, వక్తృత్వ పు పోటీలు. ఈనెల 24 నుండి 27 తేదీ వరకు జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు" కళాశాల విద్యా ర్థులకు, సైబర్ క్రైమ్ నియంత్ర ణలో యువత యొక్క పాత్ర టాపిక్ పై, మరియు పోలీసు సిబ్బందికి మరియు పోలీస్ పిల్లలకుజిల్లా పోలీస్ కార్యాల యంలో పర్యావరణ పరిరక్షణలో పోలీసులు యొక్క చర్య అనే అంశాలపై చర్చావేది కలు, వక్తృత్వపు పోటీలు నిర్వహించను న్నారు.సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తుల పీచమణిచే మరియు త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు బ్రేవరీస్ చిత్రాలను ఈనెల 26 న జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లలో మరి యు స్థానిక కేబుల్ టి.వి లలో ప్రదర్శిం పనున్నారు. ఈనెల 26 నుండి 27 వ తేదీ వరకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు సబ్ డివిజన్ కార్యాల యాలు, పోలీసు స్టేషన్‌ల స్థాయిలో ఓపెన్ హౌస్‌లు నిర్వహించ నున్నారు. పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాలు, సాధనాలు, పరికరాలను ప్రదర్శి ంచి విద్యార్థు లు, ప్రజలకు అవగాహన చేయ నున్నారు. పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహ ణ గురించి తెలియజేయ నున్నా రు. సేవాదళ్ డ్రస్ , ఫైబర్ లాఠీ, బాడీ ప్రొటెక్టర్ , స్టోన్ గార్డు, హెల్మెట్ , కేన్ లాఠీ, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ హెవీ, మీడి యం, లైట్ డే మరియు నైట్ విజన్ బైనాక్యూలర్లు, జి.పి.ఎస్ , మెగా ఫోన్, లెటర్ బాంబు డిటెక్టర్ , ప్యాకెట్ స్కానర్ , డి.ఎస్ .ఎం.డి, నార్కో డిటెక్సన్ కిట్ , పాలిరే యు.వి.లైట్ , క్లూస్ టీం, డస్ట్ ఫుట్ ప్రింట్ లిఫ్టర్, బాడీవోన్ కెమేరాలు, ఫిన్స్ ( ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్ వర్కింగ్ సిస్టం) , డ్రోన్ కెమేరా లు, డి.ఎఫ్ .ఐ.డి, బాంబు రింగ్ మరియు డాగ్ స్క్వాడ్ కు సంబంధించిన పోలీసు జాగి లాలను మైన్ ప్రూఫ్ , వజ్ర, వాటర్ కేనన్ వాహనాలను ప్రదర్శనలో ఉంచనున్నారు. పోలీసుల దర్యా ప్తుల్లో కీలక భూమిక పోషించే డాగ్స్ బృందం విన్యాసాలు ప్రదర్శించను న్నారు.జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు తమ పరిధుల్లో ఈనెల 28 న వైద్య శిబిరాలు, రక్తదానాల కార్యక్రమాలు నిర్వహించి సామాజిక సేవను చాటనున్నారు.విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు గురించి ఈనెల 29 వ తేదీన సెమినార్లు/ ఉపన్యాసాలు నిర్వహించనున్నారు. అంతేకాకుండా సమాజం కోసం పోలీసులు చేస్తున్న సేవలు, విధులు, త్యాగాలు గురించి నాటికలు మరియు పాటల రూపంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టను న్నారు. ఈనెల 30 న..పోలీసు అమరుల కుటుం బాల్లోని ప్రత్యేక సాధకుల ను గుర్తించి వారికి సన్మానం చేయడం, వారి సేవలను ప్రశంసించనున్నారు. సమైక్యత భావాన్ని చాటుతూ ప్రజల సహకారంతో ఈనెల 31 న జిల్లా వ్యాప్తంగా సమైక్యతా దినం పాటిం చనున్నారు. 31 వ తేదీన ఉదయం యూనిట్ రన్, సాయంత్రం క్యాండిల్ ర్యాలీతో పోలీసు అమర వీరుల వారోత్సవాలు జిల్లా ఎస్పీ చెప్పారు.

# పండగ పూట విషాదం

### - ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులు దుర్మరణం, మరొకరికి తీవ్ర గాయాలు





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు

**నల్లమాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త**

దీపావళి పండుగ సంతోషంగా గడపాల్సిన ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. మండలంలోని గోపేపల్లి వద్ద ఆదివారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో నల్లమాడకు చెందిన లక్ష్మణ సాయి (19) అరుణ్ కుమార్(19) అక్కడికక్కడే మృతిచెందాడు. చారుపల్లి బన్నీ అని యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, మృతుల సమీప బంధువులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. భవన నిర్మాణ కార్మికుడైన వెంకటనారాయణ కుమారుడు లక్ష్మణ సాయి కూరగాయల వ్యాపారం చేసే కుళ్లాయమ్మ కుమారుడు అరుణ్ కుమార్, లేట్ గంగులప్ప కుమారుడు చారుపల్లి బన్నీ ముగ్గురు మంచి స్నేహితులు. స్థానిక గంగా థియేటర్ సమీపంలో ఒకే వీధిలో వీరు నివాసం ఉంటున్నారు. లక్ష్మణ సాయి ఇంటర్, అరుణ్ కుమార్, బన్నీ పదో తరగతి వరకు చదివి అనంతరం చదువు మానేశారు. బన్నీ కొన్ని నెలల క్రితం బెంగళూరుకు వలస వెళ్లి అక్కడ ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు తెలిసింది లక్ష్మణ సాయి, అరుణ్ కుమార్ లు ఇంటి వద్దనే చిన్న చిన్న పనులు చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండేవారు. చారుపల్లి బన్నీ బెంగళూరు నుంచి రెండు రోజుల క్రితం నల్లమాడకు వచ్చాడు. శనివారం రాత్రి నల్లమాడలోని షిరిడి సాయిబాబా గుడి వద్ద ఇతరులు చిన్నమ్మ కథ నాటకం ఏర్పాటు చేశారు. లక్ష్మణ సాయి, అరుణ్ కుమార్, చారుపల్లి బన్నీ ముగ్గురు ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు వరకు చిన్నమ్మ కథ నాటకాన్ని తిలకించారు. స్నేహితుడిని బస్సు ఎక్కించడానికి వెళ్లి; తమ స్నేహితుడు చాటపల్లి బన్నీ బెంగళూరుకు వెళ్లడానికి కదిరిలో బస్సు ఎక్కించడానికి ముగ్గురు స్నేహితులు కలిసి ఒకే ద్విచక్ర వాహనంలో నల్లమాడ నుంచి కదిరికి బయలుదేరి వెళ్లారు. కదిరికి వెళ్లార లేక ఏదైనా కారణం చేత మార్గమధ్యం నుంచి ఇంటికి తిరుగు ముఖం పట్టారో తెలియదు కానీ మండల పరిధిలోని గోపేపల్లి వద్ద రోడ్డు మలుపులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన చెట్లు చెట్టును ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న లక్ష్మణ సాయి, అరుణ్ కుమార్ లు ఎగిరి సమీపంలోని బండరాళ్ళ మీద పడడంతో ఇరువురికి తల, చాతిపై తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన చారుపల్లి బన్నీ ని కుటుంబ సభ్యుల చికిత్స నిమిత్తం కదిరి ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. సమాచారం అందుకున్న సిఐ నరేందర్ రెడ్డి తమ సిబ్బందితో ఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పంచనామా అనంతరం అదేరోజు సాయంత్రం లక్ష్మణ సాయి నల్లమాడలో , అరుణ్ కుమార్ ను స్వగ్రామం కుటుంబ సభ్యులు అంత్రక్రియలు నిర్వహించారు. మృతులిద్దరూ ఏకైక సంతానం కావడంతో వారి తల్లిదండ్రుల దుకాణానికి అంతులేకుండా ఉంది.







**అనంతపురం నగరంలోని రాంనగర్ 80 అడుగుల రోడ్ ఎక్స్టెన్షన్ లో సవేరా హాస్పిటల్ సమీపంలో టపాసుల దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేశారు.. పెద్ద ఎత్తున స్టాల్స్ ఏర్పాటు చేయడంతో ఆదివారం దుకాణాల ఎదుట వినియోదారుల రద్దీ కనిపించింది.. సోమవారం పవిత్ర దీపావళి పండుగను పురస్కరించుకొని ఇరువాకులు దుకాణాలను ఏర్పాటు చేశారు. దీపావళి రోజు ఇళ్ళ ఎదుట , దుకాణాలలు, కార్యాలయం ఎదుట తదితర ప్రాంతాల్లో సంతోషంతో టపాకాయలు కాల్చేందుకు యువతీ యువకులతో పాటు పెద్దలు కూడా దుకాణాల వద్దకు తరలివచ్చారు. అనంతపురం నగరమే కాకుండా చుట్టుపక్కల మండలాల ప్రజలు కూడా టపాకాయలు కొనుగోలు చేసేందుకు రావడంతో అనంతపురంలోని టపాకాయల అమ్మకాల దుకాణాల వద్ద వినియోదారులతో కిటకిట లాడటము కనిపించింది.**

02ATP19_02ATP19.qxd 19-10-2025 PM 10:52 Page 1



### చిత్రావతి నది ఒడ్డున...
# వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ

-బూదిలిలో బోయ కులస్తుల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు
-కోలాహలంగా మహిళలతో కళశాల ఊరేగింపు, చిత్రావతి నది ఒడ్డున పండుగలా సంబరాలు
-సర్పంచు అంజి ఆధ్వర్యంలో కార్యక్రమాలు...హాజరైన బోయ అగ్రనేతలు, వివిధ వర్గాల పెద్దలు


ప్రతిష్ఠించిన వాల్మీకి విగ్రహం, జ్యోతుల ఊరేగింపులో మహిళలు


విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ప్రముఖులు

గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బోయల ఆరాధ్య దైవం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బూదిలి పంచాయతీ కేంద్రంలో ఆదివారం బోయ కులస్తుల నేతృతంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. బూదిలి సర్పంచు రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ సమీపంలోని చిత్రావతి నది ఒడ్డున ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థూపంపై ఆదివారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక కళశాలతో భారీ ఎత్తున ఊరేగింపుగా వచ్చి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ వేడుకల నేపథ్యంలో విగ్రహ స్థాపన సమీపంలో సుందరంగా అలంకరించడంతో చిత్రావతి నది ఒడ్డున పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి విగ్రహం వద్ద హోమాలు, గణపతిపూజ, మహామంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు వంటివి పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు గ్రామ పెద్దలు దేశాయ్ నాగిరెడ్డి, దేశాయి శ్రీనివాసరెడ్డి, దేశాయ్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు సైతం హాజరై వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు వెంకటనారాయణ, పాలసముద్రం నరసింహులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, వానవోలు సర్పంచు శ్రీరాములు, గౌనివారిపల్లి ఆది, అన్నపూర్ణ ఆదినారాయణ, స్థానిక కార్యక్రమ నిర్వాహకులు పోస్టు నరసింహమూర్తి, నేతాజీ స్కూల్ అంజి, పాలసముద్రం ఆదినారాయణ ,లక్ష్మినరసింహ, ఈశ్వర్, వాల్మీకి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, ఆదినారాయణ, తలారి శంకర, రాజు, నరసింహులు, గోపి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల జర్నలిస్టులకు...ఉమర్ దీపావళి కానుకలు


దీపావళి కానుకలను అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

దీపావళి పండుగను పురస్కరించుకొని మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకుడు, సమాజ సేవకులు ఉమర్‌ఖాన్ మండలంలోని పాత్రికేయులకు దీపావళి కానుకగా బాణాసంచ అందజేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని నివాసం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, బోర్‌వెల్ అశ్వర్థరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, గిరిధర్‌గౌడ్, సుబ్బరాయుడు, కమ్మవారిపల్లి బాలకృష్ణ, తదితరుల చేతుల మీదుగా దాత ఉమర్ బాణాసంచా బాక్సులను అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బిసికాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం

- ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోరు వేయించిన టిడిపి నేతలు

చిలమత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త


మోటర్ ఏర్పాటు చేయిస్తున్న దృశ్యం

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ఆయన పిఏ వీరయ్య సూచనల మేరకు టిడిపి నేతలు చిలమత్తూరు పంచాయతీలోని బిసి కాలనీలో బోరు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. పల్లెబాట కార్యక్రమంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆదివారం బైరేకుంట్లలో బోరు వేయించి కొత్త పంపుసెట్టు, మోటర్ ఏర్పాటు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం తాగునీటి సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఆయన పిఏలు వీరయ్య, సురేంద్ర, శ్రీనివాసులుకు బిసి కాలనీవాసులు, మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల కన్వీనర్ శ్రీనివాసులు, సీనియర్ టిడిపి నాయకులు జి.లక్ష్మినారాయణ యాదవ్, చిలమత్తూరు పంచాయతీ కన్వీనర్ భాస్కర్, టిడిపి నాయకులు కదిరప్ప, వాటర్ మాన్ గౌస్, అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.


బోరులో నీరు సమృద్ధిగా పడిన దృశ్యం

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేయండి

- కోటి సంతకాల సేకరణ ప్రారంభం


కోటి సంతకాల సేకరణ ప్రారంభ దృశ్యం

అమరాపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రం మైన అమరాపురంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని రద్దు చేయాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ త్రీలోక్నాథ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైకాపా ముఖ్య నాయకులు రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీర కేతరాయప్ప, ఎంపీటీసీలు నాగభూషణ్, నారాయణ గౌడ్, హనుమంతరాయ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివన్న, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, నియోజకవర్గ ఐటీ వింగ్ గొల్లమార నపల్లి చిత్తన్న, సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణప్ప, పంచాయితీ కన్వీనర్ గాలి రవికుమార్, సదానంద్ గౌడ్, శంకర్, మల్లికార్జున, సర్పంచ్ చిత్తన్న, బీడీ మూర్తి, గాలి దాని గౌడ్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మూర్తి, నాగేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వంలో నిర్మాణం చేసిన మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేయాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ విగ్రహం వద్ద పూలమాలవేసి ప్రారంభించారు.

## సహకార సంఘంలో అందుబాటులో 500 వేప పిండి బస్తాలు

అమరాపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త


లారీల్లో వచ్చిన వేపపిండి

మండలం కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో 500 బస్తాలు స్పీక్ వేప పిండి రైతులకు అందుబాటులో ఉన్నట్లు సింగల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్ తెలిపారు. అలాగే 12.6 టన్నుల యూరియా కూడా వచ్చినట్లు ఆయన తెలిపారు మంగళవారం ఉదయం నుండి వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అవసరం ఉన్న రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఒక రైతుకు ఒక బస్తా మాత్రమే పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే అన్ని గ్రామపంచాయతీలోని రైతు సేవ కేంద్రాల్లో అవసరం మేరకు యూరియా పంపిణీ చేస్తామని ఎవరు రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు రైతులకు కావలసిన డిఏపి కాంప్లెక్స్ సాలిబుల్ ఎరువులు పశువుల దాన టార్ పాలిన్లుఅందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. . ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ బిటి చెన్నప్ప వాల్మీకి నాయకుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 29 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు


పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

రొళ్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలం లోని రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 1995-96 సంవత్సరంలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన గురుపూజోత్సవ నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు పాఠాలు నేర్పిన విశ్రాంతి ఉపాధ్యాయులు శివరామప్ప, గోవిందప్ప తదితర గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.అనంతరం వివిధ రంగాల్లో స్థిరపడి ఒకే వేదికపై కలవడంతో వారు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తదుపరి పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను యాజమాన్యాలు శాలువాతో ఘనంగా గౌరవించారు.

## మలయనూరు చెరువు ఆయకట్ట అభివృద్ధి

కుందుర్పి, అక్టోబర్ 19, ప్రభాతవార్త


జెసిబితో కంప చెట్లను తొలగిస్తున్న టీడీపి నాయకులు

కుందుర్పి మండలం మలయనూరు చెరువు ఆయకట్ట చుట్టూ పెరిగిన కంప చెట్లను టిడిపి నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు ఆదివారం తొలగించారు. చెరువు కట్ట పరిసర ప్రాంతాలలో పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను జెసిబీ సహాయంతో తొలగించామని టిడిపీ నాయకులు తెలిపారు. మలయనూరు అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా చెరువు ఆయకట్ట చైర్మన్ సమాధమ్మ , వైస్ చైర్మన్ శ్రీనివాసులు మరియు సీనియర్ నాయకులు సంజీవ స్వామి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, ఈరన్న, రామాంజనేయులు, గురు స్వామి, జిన్నాఓబన్న, దుర్గేశ్ భానుకోటరాజు దేవరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరికి కంటిచూపు

ధర్మవరంటౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త


సురువు వరలక్ష్మీ సరోజమ్మ(ఫైల్ఫోటో)

పట్టణంలోని శారదానగర్ కు చెందిన సురువు వరలక్ష్మీసరోజమ్మ(50) ఆదివారం అనారోగ్యంతోమృతిచెందింది.దీంతో విశ్వదీపాసేవాసంఘం సభ్యులు మృతురాలి కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు జిల్లా అంధత నివారణసంస్థ, రెడ్ క్రాస్ సొసైటి డీవై కుళ్లాయప్ప,కంటి రెట్రావైల్ సెంటర్ సహకారంతో టెక్నీషియన్ రాఘవేంద్ర, విశ్రాంతి కంటి వైద్యనిపుణులు నరసింహులు కంటి కార్నియా సేకరించడం జరిగిందన్నారు.కుటుంబసభ్యులకు విశ్వదీపాసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వదీపాసేవాసంఘం పౌండర్ కోళ్లమొరం చంద్రశేఖర్రెడ్డి, సంఘం పట్టణ అధ్యక్షులు గాజులసురేశ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్రెడ్డి, జూజారు రఘు, టీచర్ లక్ష్మీనారాయణ, ఆది, కేశవరెడ్డి, ఆదినారాయణ, వెంకటరమణ,బాబు పాల్గొన్నారు.

## రాత్రివేళ ఆకస్మిక తనిఖీలు చేపట్టిన జిల్లా ఎస్పీ



పుట్టపర్తి అర్బన్, కొత్తచెరువు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:

పుట్టపర్తి అర్బన్, బుక్కపట్నం కొత్తచెరువు అఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లతో పాటు ,జిల్లా పోలీస్ కార్యాలయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రిపూట పోలీసులు గస్తీలు పెట్రోలింగ్ ,తనిఖీలు చేస్తున్నారా లేదా , ఎంతమంది సిబ్బంది వీధుల్లో ఉంటున్నారు, అని స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా రాత్రి పూట సిబ్బంది ఆయా స్టేషన్లో ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారు. ఎవరెవరు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు? అనే విషయాలను ఆరా తీశారు. రాత్రిపూట గస్తీలు చేపట్టి ఎక్కడ ఎలాంటి సంఘటనలు, చోరీలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రాంతాలు కాలనీలలో ముమ్మరంగా పోలీసులు గస్తీలు నిర్వహించాలని ఎవరైనా అర్ధరాత్రి వేల రోడ్లపై సంచరిస్తే వారి యొక్క పూర్తి ఆధారాలు తెలుసుకోవాలని, సిబ్బందికి మరిన్ని సూచనలు చేశారు. నేడు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు అక్టోబర్ 20 వ తేది సోమవారం దీపావళి పండుగ (ప్రభుత్వ సెలవు దినం) కావడంతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) "ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే అర్జీదారులు వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు (ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మహిళలు, ప్రజల భద్రతే ముఖ్యం

డి.ఎస్.పి విజయ్ కుమార్


గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పి విజయ్ కుమార్

పుట్టపర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మహిళలు,ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత గా బావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన చేపట్టినట్లు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలియజేశారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి పుట్టపర్తి రూరల్ పరిధిలోని కప్పల బండ గ్రామంలో " వారధి ప్రోగ్రాం" అనే కార్యక్రమం చేపట్టారు. నేరాలు పై ప్రజలకు డిఎస్పి అవగాహన కల్పించారు. మహిళ భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావలు, సైబర్ సేఫ్టీ, రోడ్డు సేఫ్టీ, శక్తీ యాప్, డిజిటల్ మోసాలు మహిళలు, బాలికలపై జరిగే నేరాలు , డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు ,ఫోక్సో కేసుల , గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రజలకు వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకూడదని తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంతరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100,112 కు సమాచారం అందించాలని, ఈ సందర్భంగా డిఎస్పీ విజయ్ కుమార్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై లింగన్న గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పక పాటించాలి

ధర్మవరం టౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త


టపాను షాపుల యజమానులతో మాట్లాడుతున్న డీఎస్పీ

టపాసుల దుకాణాల యజమానులు పోలీసుల నిబంధనలు తప్పక పాటించి విక్రయాలు జరపాలని అలా కాకుండా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ధర్మవరం డీఎస్పీ హేమంతు కుమార్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో తన సిబ్బందితో కలిసి టపాసుల దుకాణాలు ఏర్పాటుచేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం డీఎస్పీ దుకాణ యజమానులకు పలు సూచనలు తెలిపారు. ప్రతిషాపు యజమాని లైసెన్స్ కలిగిఉండాలని, ప్రతిషాపులో అగ్నిమాపక పరికరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సరైన పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేసుకోవాలని భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పిల్లలుటపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ దీపావళి పండుగను అందరు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## సత్ప్రవర్తనలుతో జీవించండి


పోలీస్ స్టేషన్లో నిందితులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై సోమశేఖర్

బత్తలపల్లి, అక్టోబర్19 ప్రభాతవార్త

పోలీస్ రికార్డులకెక్కి నరౌడీ షీటర్స్, అనుమానితులు పోక్సో కేసులలోని నిందితులు, పాత కేసులలో ముద్దాయిలు సత్ప్రవర్తనలతో జీవించాలని ఎస్సై సోమశేఖర్ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పోలీస్ స్టేషన్లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిందితులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై సోమశేఖర్ మాట్లాడుతూ వివిధ నేరాలలో పాల్గొన్న నిందితులను ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్ పిలిపించి వారి కదలికలు నడవడికపై కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ రికార్డులలో పేర్లు తొలగించేటంతవరకు ఎలాంటి నేరాలకు పాల్పడకూడదన్నారు. ఘర్షణలు హత్యలు ఇతరత్రా నేరాలలో ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులందరితో తాము ఎలాంటి నేరాలు చేయమని అంగీకార పత్రం తీసుకున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి


లోక్నాథరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

గత రెండు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త చంద్రగిరి లోకానాథరెడ్డి. కుటుంబాన్ని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు. ఆదివారం గ్రామానికి విచ్చేరుకున్న ఆయన పలువురి ఇంటికి వెళ్లి పరామర్శించారు. తొలుత చంద్రగిరి లోకానాథరెడ్డి ఇంటికి చేరుకుని మృతుని భార్య సుహాసినితో పాటు కుమారుడు కుమార్తెలను, అతని తల్లిని పరామర్శించారు. ఆరోగ్యంగానే బాగా ఉండేవాడు కదా ఎందుకు ఇలా జరిగింది, ముందే మీకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని వివరించారు. ధైర్యంగా ఉండాలని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా వైఎస్సార్సీపీ నాయకుడు గుర్రం నరసింహారెడ్డి ఇంటికి చేరుకుని ఆయన ఆరోగ్యంగా గురించి ఆరా తీశారు. ఆనంతరం గుర్రం పరమేశ్వరరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కమతం ఈశ్వరయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి, కోటి సురేష్, షరాబ్ యోగానంద ఆచారి, సాకే సురేష్, మినమనూరి లోకేష్, బిల్లే సూరి, విల్లే వెంకటనారాయణ, బొంతల నారాయణస్వామి, బొంతల ప్రతాప్. బొంతల రాఘవ తదితరులు ఉన్నారు.

## లింగారెడ్డిపల్లిలో కల్లమడప్పస్వామి, వసికేరప్పస్వామిల గ్రామోత్సవం


పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తదితరులు

బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో శనివారం రాత్రి బొంతల వంశస్తుల ఆధ్వర్యంలో కొడిమి కల్లమడప్పస్వామి, మరూరు వసికేరప్పస్వామి గ్రామోత్సవంను వైభవంగా నిర్వహించారు. బొంతలఖి ఈశ్వరయ్య, పావని దంపతులు తమ స్వగృహం నుంచి గ్రామంలో స్వామిని ఊరేగింపు నిర్వహించారు. గ్రామోత్సవంలో పెద్దపెద్ద డ్రమ్ముల మోతలతో ఆకర్షణీయంగా సాగింది. స్వామి పూజార్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు నారికేళాలను సమర్పించారు. ఆనంతరం ఆదివారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు యోగానంద ఆచారి, వైఎస్సార్సీపీ నాయకులు గుర్రం నరసింహారెడ్డి, బిల్లే సూరి, వెంకటనారాయణ, పూజారి కల్లమడప్ప, పూజారి మహేష్. బొంతల నారాయణస్వామి. వీరనారప్ప, కేశవ, బొంతల ప్రతాప్. బొంతల రాఘవ, హరి, రమేష్, సురేష్, రామకృష్ణలతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి సత్ప్రవర్తనతో మెలగండి


రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సిఐ జి ఎం శంకర్

కొత్తచెరువు అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ జి మారుతి శంకర్ ఆదివారం ఉదయం కొత్తచెరువు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల లను స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ఇకనుంచి మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు ఈ సందర్భంగా రౌడీ షీటర్ల అసాంఘిక కార్యకలాపాలుల కు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు చిన్నపిల్లలు, మైనర్ బాలికలు ,మహిళలపై లైంగిక వేధింపులు అఘాయిత్యాలు తదితర చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడ తాయన్నారు తదితర అసాంఘిక కార్యకలాపాలుకి పాల్పడితే చట్టరీత్యా వారిపై పీడి యాక్ట్ మరియు గ్రామ బహిష్కరణ నిర్వహిస్తామని హెచ్చరించారు

## ఘనంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ పదవీవిరమణ కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసమూర్తి

గుడిబండ అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన ప్రసాద్ పదవీవిరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాలలో బాలికల విద్య కోసం ప్రిన్సిపాల్ ప్రసాద్ చేసిన సేవలు అమోఘమని గుడిబండ మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.తదనంతరం ప్రిన్సిపాల్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, ఎంపిటిసి వనజా శశిధర్, లాయర్ శివకుమార్,బూదిపల్లి జయరామప్ప, వెంకటేష్,జవనడుకురంగ తదితరులు పాల్గొన్నారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నూతన తాత్కాలిక కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాస్ రాజు అధ్య క్షతన అనంతపురంలో స్థానిక వి.బి.వీ హోమ్‌లో జరిగిన సమావేశంలో ఎన్‌టిఎ (నోబుల్ టీచర్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులుగా పతకమూరి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్య దర్శిగా వి.రవి, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా వెంకటేశులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివ శంకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## ఉయ్ లవ్ రీడింగ్



ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్, పర్సనల్ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి పి.రమ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనం తపు రంలో ఆదివారం ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరాములు, డాక్టర్ అంకె రా మలింగయ్య, హరి రిటైర్డ్ డీస్పీ ఎక్సయిస్, రిసోర్స్ పర్సన్ మహేష్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రెరి యన్ పి.కమ్మన్న, ఉజ్జనేశ్వరి, జిఎం బాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పండిత పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్రి స్వామికి ఆత్మీయ అభినందన సన్మానం



ఎరిస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

పండిత పరిషత్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమేష్ అధ్య క్షతన రాష్ట్ర కార్యనిర్వహక అధ్య క్షులుగా ఎన్నికైన ఎర్రిస్వామి గారి ని ఘనంగా సన్మానించడం జరి గింది. ఈ కార్యక్రమంలో అ ధ్యక్షులు హనుమేష్ గారు మా ట్లాడుతూ.. 2004 సంవత్సరం నుండి నేటి వరకు అలుపెరుగక నిరంతరం భాషా పండితుల ఉన్నతికి కృషిచేసిన ఎర్రిస్వామి గారు మరింత బాధ్యతగా మరెన్నో పదవులు అధిష్టించి భాషలకు తెలుగు సంస్కృతికి పాటుపడాలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తులసి రెడ్డి నాయకులు సంజీవ్ కుమార్ గురివిరెడ్డి నవీన్ రవికుమార్ మాచర్ల రాజు ఏపీటీఎఫ్ 1938 కులశేఖర్ రెడ్డి పి ఆర్ టి యు విష్ణువర్ధన్ రెడ్డి ఎస్ టి యు రమణారెడ్డి యుటిఎఫ్ రమణయ్య పిఈటి సంఘ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి మునిసిపల్ కార్పొరేటర్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయుల సంఘ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ గారు ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు పుల్లారెడ్డి భాషా పండితులు భాషాభిమానులు హాజరై ఎర్రిస్వామి గారు భాషా పండితులకు మరింత మెరుగైన సేవలు చేయాలని కొనియాడారు

## బిజెపి పట్ల యువత ఆసక్తి

### - మోడీ విధానాలతో బిజెపి వైపు ఆసక్తి చూపుతున్న యువత
### - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్




బిజెపిలో చేరుతున్న యువకులు

అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

దేశంలో ప్రధానమంత్రి నరేం ద్రమోదీ నాయకత్వం పట్ల ఆసక్తి కనబరుస్తూ యువత పెద్ద ఎత్తున బిజెపి వైపు ఆకర్షితులు అవుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. నగరంలోని నవోదయ కాలనీలో మనిష ఆధ్వర్య ంలో పలువురు యువకులు ఆది వారం బిజెపిలో చేరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డిలు పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా వారు యువకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత వ్యక్తిగతంగా దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో బిజెపిలోకి చేరడం హర్షించ దగ్గ విషయమన్నారు. దేశంలో మోదీ నాయకత్వంలో ఆర్థికంగా దేశం బల పడుతోందని, సైనిక పరంగా శక్తి వంతంగా దేశం ప్రపంచంలోనే అగ్రగా మిగా ఉందన్నారు. పార్టీలో చేరిన వారు, పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని వారు సూచిం చారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట రాజు, యువమోర్చ నాయకులు మేఘనాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ధన్వంతరి జయంతి వేడుకలు

### - ఘనంగా నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

వైద్య బ్రహ్మ ధన్వంతరి జయంతి వేడుకలను నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం జయమనెమ్మ కళ్యాణ మండపంలో అటహాసంగా నిర్వహించారు. ముందుగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లాలో ఇంటర్‌లో 19మం ది, 10లో 33 మంది విద్యార్థులకు నగదు పురస్కారం సర్టిఫికెట్ అందజేశారు. నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రంగయ్య, అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా డిఎస్పి ఉపేంద్ర బాబు, ఎం.శైలజ, విశ్రాంత ప్రిన్సిపల్ సారంగపాణి, సివిల్ సర్జన్ డాక్టర్ వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు సుబ్ర మణ్యం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివేకానంద స్వామి, ఎంపీడీవో దివాకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, గౌరవ సలహాదారులు శివప్రసాద్, కార్యదర్శి శివశంకర్, కోశాధికారి నాగరాజు, డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ ఉదయ్ కిరణ్, ఆర్ఎంపీ డాక్టర్ మస్తానయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్టీసీ శ్రీనివాసులు, కార్పొరేటర్ శేఖర్ బాబు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ.. విద్యతోనే అత్యుత్తమ శిఖరాలను అధిరోహించడం సాధ్యమ వుతుం దన్నారు. విద్యార్థి దశ నుండే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని పటుదల క్రమశిక్షణతో వాటిని అధిరోహించాలన్నారు. డి.ఎస్.పి ఉపేంద్రబాబు రానున్న విద్యా సంవత్సరానికి కూడా చేయూతనందిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్ వివేకానంద స్వామి, విశ్రాంత అధ్యాపకురాలు పుష్పావతి ఆధ్వ ర్యంలో విద్యార్థులు వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉషాదేవి, హనుమేష్, సత్యనారాయణమ్మ, మురళి, ఎం.రామాంజనేయులు, జెవి రమణ, సాంబశివుడు, శివయ్య, గోపాల్, బిసి వరదరాజులు, ఎం నరసింహులు, కడియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

## అధికారుల అలసత్వం..కూటమి నేతలకు వరం

### మీ అవినీతి బాగోతం బయట పడగానే ఎందుకు ఉలిక్కి పడుతున్నారు : ఎంపీపీ సుబ్బర హేమలత ఫైర్

ఆత్మకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త

అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన దోచుకోవడం ఆ అవినీతి బాగోతం బయట పడగానే ఇతరులపై బురద జల్లడం టీడీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని ఎంపీపీ సుబ్బర హేమలత ఆరోపించారు. ఆదివారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడా చూసినా విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నది కూటమి నేతలే అని విషయం యావత్ ప్రజానీకానికి తెలుసు అన్నారు. టీడీపీ నేతల కళ్లు ఏమైనా కాకులు ఎత్తుకెళ్లా యా , ఆ పార్టీ అధినాయకుడు చంద్రబాబు దగ్గర నుంచి కిందిస్థాయిలో ఉన్న కార్యకర్త వరకు అవినీతి, అక్రమాలు చేయడం పరిపాటిగా మార్చుకున్నారని, ఇప్పుడు మీరు చేసిన అవినీతి బయట పడగానే గుడ్డిగా తప్పుడు ఆరోపణలు చేయడం ఏంటని ఎంపీపీ సుబ్బర హేమలత ఘాటుగా ప్రశ్నించారు. మండలంలోని బి.యాలేరులో టీఎన్ఎస్ఎఫ్ సభ్యుడు బండి పరుశురాం ఉపాధిహామీ పనులకు వెళ్లకుండానే, అది కూడా అనంతపురంలో నివాసం ఉంటూ కూడా బి.యాలేరులో పని చేసినట్లు దొంగ బిల్లులు తిన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ అవినీతి బాగోతం వెలుగులోకి రాగానే టీడీపీ నేతలు ఎందుకు ఉలిక్కి పడుతున్నారన్నారు. గుర్రం గుడ్డిదైనా దాణాకు ఏమి తక్కువ కాదన్న ట్లు ఆ పార్టీలో ఉన్నవారంతా కూడా ఎవరికి తోచినంత వారు దొంగబిల్లులు చేసు కుని తిన్నది కాక, తమపై అసృత ఆరోపణలు చేయడం ఏంటని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాప్తాడు నియోజక వర్గంలో దొంగలు పడ్డారని, ముఖ్యంగా ఆత్మకూరు లో కూడా టీడీపీ నేతలు ప్రభుత్వ సొమ్మును గద్దల్లా తినేస్తున్నారని ఆరోపించారు. 202425 సంవత్సరంలో అంటే కూటమి ప్రభుత్వం వచ్చాక టీడీపీ మండల కన్వీనర్ గంతే శ్రీనివాసులు బాస్యంకుంట మరమ్మతుల పేరిట దొంగబిల్లులు చేసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇందుకు సాక్ష్యాలు కావాలంటే కూడా ఇస్తామ న్నారు. అధికారులు కూడా టీడీపీ నేతల అక్రమాలపై విచారణ చేపట్టి, అందించి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



సుబ్బర హేమలత

## బ్రాహ్మణపల్లి 93 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి కాదు అసలు వారసులు మేమే

### - తాతల నాటి కాలం నుండి మా ఆధీనంలో ఉంది - చెరువు సాగు తాగు నీటి కోసం సొంతంగా తవ్వుకున్నదే - భూ యజమానులు వెంకటేశులు, నారాయణస్వామి, వేణు తదితరులు వివరణ

కూడేరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామరెవెన్యూ సంబంధించి 93 సర్వే నెంబర్ విస్తీర్ణం యందు రైతు కూలి సంఘం అంటూ కొంతమంది పేద ప్రజలను మభ్యపెట్టి దౌర్జన్యముగా మా ప్రైవేటు భూములలో పేద ప్రజలతో కొట్టాల వేయించడం జరుగుతున్నదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం, భూయజమానులైన వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారికి ఉన్న ఆ భూమి సర్వహక్కులు రెవెన్యూ రికార్డులతో సహా విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ లు మాట్లాడుతూ 93 సర్వేనెంబర్ భూమి విస్తీర్ణం 134 ఎకరాలని, ఈ భూమి 1920 సంవత్సరం నుండి మా తండ్రి గారైన హనుమంతప్ప వారి సోద రులైన వెంకటరమణప్ప, చిన్న రామప్ప, వీరు నలుగురుఅలనాటి కాలంలో సోత్రియ భూములను అలనాటి కాలంలో 1943 సంవత్సరంలో మా తండ్రులు కొనుగోలు చేయడం జరిగిందని విలేకరులకు తెలియజేశారు. ఆ కాలము నాటి మా సొంత భూముల యందు సాగు తాగు నీరు కోసం చెరువును నిర్మించుకోవడం జరిగిందని. సొంత భూములు చెరువు నిర్మించుకోకూడదా అంటూ కొంతమంది నాయకులు పై ఆవేశం వెలిపించారు. 93 సర్వే నెంబర్లు దౌర్జన్యముగా అఖిల భారత రైతు కూలీ సంఘం అంటూ రాయుడు మరి కొంతమంది నాయకులు కలిసి దౌర్జన్యంగా మా భూమిని ఆక్రమించుకొని. పేదవారితో కలిసి కొట్టాలు దౌర్జన్యంగా వేయడం. మా భూములపై కోర్టుకు వెళ్ళాము అని అంటు పేద ప్రజలతో డబ్బులు వసూలు చేయడం నిరుపేద ప్రజలను మోసం చేయడం ఇది మంచిది కాదు అని హితువు పలి కారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు పత్రిక విలేకరులు సమక్షంలో తెలియజేసిన ఏమన గా అది మా సొంత భూమి. దయచేసి నాయకులను నమ్మి మోసపోకండి.ఎవరికి అనవసరంగా డబ్బులు ఇచ్చి ఇబ్బందులకు గురి కావద్దని నిరుపేద ప్రజలకు విలేకరుల సమావేశం ద్వా రా తెలియజేశారు. ఒకటి రెండు రోజుల్లో మా భూములను ఖాళీ చేయకపోతే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. దౌర్జన్యంగా ఆక్రమించుకున్న నాయకులపై కేసు పెట్టాలని జిల్లా పోలీస్ అధికారులకు తెలి యజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ యజమానులు వెంకటే శులు, పురుషోత్తం, జయ సింహ, నారాయణస్వామి, వేణు, సత్యనారా య ణ, దిలీప్, మోహన్, వెంకటేష్, రామకృష్ణ తదితరులు విలేకరుల సమావేశం లో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూ యజమానులు

## .నారాయణప్ప ఆశయాలను కొనసాగించాలి

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్, సి.జాఫర్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 19 ప్రభాతవార్త

కామ్రేడ్ కందుకూరు సి. నారాయణప్ప 7వ వర్ధంతి కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యాలయం నందు ఆదివారం ఉదయం 11 గంటలకు కార్యదర్శివర్గ సభ్యుడు పి. రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డి.జగదీష్,సి.జాఫర్ హాజరై మాట్లాడుతూ కందుకూరు సి నారాయణప్ప తన యుక్త వయసు నుంచి కమ్యూనిస్టు పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కష్ట పడ్డారు. వీకే ఆదినారాయణ రెడ్డి, ఐదు కల్లు సదాశివన్, పూల కుంట సంజీవులు లాంటి మేధావులతో కలిసి ఎన్నో పోరాటాలు నిర్వహించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఎన్నో భూ పోరాటాలు చేసి కొన్ని వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించడం జరిగింది. భవిష్యత్తు నాయకులుకి కూడా కమ్యూనిస్టు పార్టీ గురించి, పార్టీ సిద్ధాంతాల గురించి, పార్టీ నందు ఎలా నడుచుకోవాలో చెప్పేవారని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి,సహాయ కార్యదర్శులు సి.మలికార్జున, జె. రాజా రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. శ్రీరాములు. టి. నారాయణస్వామి. జిల్లా కార్య వర్గ సభ్యులు . ఏ.పద్మావతి. సి.లింగమయ్య. ఎం రమేష్. బి.రమణయ్య .రాజేష్, పార్వతి ప్రసాద్. జి.శారద. వరలక్ష్మి. మండల కార్యదర్శిలు. జి.నరేష్. బం దారు శివ. మండల సహాయ కార్యదర్శి జి దుర్గాప్రసాద్. కృష్ణుడు .నియోజవర్గ నాయకులు. వన్నారెడ్డి, పోతలయ్య, శ్రీకాంత్. రామాంజనేయులు. వెంకట రాముడు. అజయ్ కుమార్. గోవింద్ గారు.మహే ష్. నరసింహులు. చాంద్ బాషా. మున్నా. నారా యణస్వామి. శ్రీనివా సులు. రామయ్య. ప్రసాద్. వేణుగో పాల్.జిల్లా నాయ కులు.,నియోజకవర్గ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు కందుకూరు

## డా.రవింద్ర రెడ్డి సేవలు మరువలేనివి

కదిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రముఖ వైద్యులు, రాజకీయ నాయకులు డా.రవింద్రరెడ్డి సేవలు మరువలేనివని కదిరి ఐఎంఎ వైద్యులు కొనియాడారు. ఈ నెల 12వ తేదిన డాక్టర్ రవింద్రరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సంతాప సభను ఆదివారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఐఎంఎ వైద్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ.. డాక్టర్‌గా అందించిన సేవలు వారి రాజకీయ ప్రస్థానం, వారి సతీమణి డా.ప్రమీళ పేదలకు అందించిన సేవలు ఎంతో విలువైనవని, వారి ప్రస్థానాన్ని డా.రవింద్రరెడ్డి కూతురు డాక్టర్ స్మిత ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లడం హర్షించ దగ్గ విషయమన్నారు. తండ్రి సేవల్లోనే కుమార్తె ముందుకు పోవడం ఆమెకు ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సినా తాము అందిస్తామని రవీంద్ర రెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకుని పట్టణంలో ప్రజలకు సేవలను చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రమణయ్య, డా.శంకరయ్య, డా.శ్రీనివాసులు, డా.నాగేంద్రకు మార్‌రెడ్డి, డా.పద్మావతిబాయి, కదిరి ఐఎంఎ అధ్యక్షులు డా.ఆజాద్, కార్యదర్శి డా.జానకీరామ్, ట్రెజరర్, డా.విద్యా సాగర్, డా.చంద్రశేఖర్‌రెడ్డి, మెడికల్‌కౌన్సిల్ సభ్యులు డా.మధన్‌కుమార్‌రెడ్డి, డా.సతీష్, డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, డా.బాబ్‌జాన్, డా.భారతిలు పాల్గొన్నారు.



డా.రవింద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కదిరి ఐఎంఎ వైద్యులు

## డ్రాగా ముగిసిన ఆంధ్ర-ఢిల్లీ మ్యాచ్

### - సెంచురీ చేసిన ఢిల్లీ బ్యాట్స్‌మెన్ దేవులక్ర

అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా ఆంధ్ర–ఢిల్లీ జట్లమధ్య జరుగుతున్న కల్నల్ సికె నాయుడు ట్రోఫీ మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. చివరి రోజు బ్యాటింగ్‌ను కొనసాగించిన ఢిల్లీ జట్టు 394 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఢిల్లీ బ్యాట్స్‌మెన్ దేవలక్రా 220 బంతువుల్లో 16 ఫోర్లు, 3 సిక్సులతో 158 పరుగులు సాధించగా, క్రిస్ యాదవ్ 70 పరుగులు సాధించారు. ఆంధ్రబౌలర్లు ఆదిత్య రెడ్డి 3 వికెట్లు, టివి సాయి శ్రవణ్ 3 వికెట్లు, సుమిత్ 2 వికెట్లు, హేమంత్‌కుమార్, హేమంత్‌రెడ్డిలు ఒక్కో వికెట్ తీశారు. ఆంధ్ర జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి 8 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 43 పరుగులు సాధించారు. ఆంధ్ర బ్యాట్స్‌మెన్ హేమంత్‌రెడ్డి 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 34 పరుగులు సాధించగా ఢిల్లీ బ్యాట్స్‌మెన్ ఎఫీస్ సింగ్ ఒక వికెట్ తీశారు. చివరకు మ్యాచ్ డ్రాగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మ్యాచ్ రెఫరీ సంజయ్‌వర్మ మాట్లాడుతూ.. టోర్నీ జరిగిన తీరు ఆటగాళ్ల ప్రదర్శనను ప్రశంసించారు. కార్యక్రమంలో ఎడిసిఎ కార్యదర్శి భీమ లింగారెడ్డితోపాటు మ్యాచ్ రెఫరీలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర ఢిల్లీ మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్

## అనుమతి లేని దుకాణాల్లో టపాసులు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

### - టపాకాసుల దుకాణాల పర్యవేక్షణలో సిఐ రాజు



టపాసుల దుకాణాలను పర్యవేక్షిస్తున్న సిఐ రాజు

కూడేరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని టపాసుల విక్రయ కేంద్రమును సిఐ రాజు పర్యవేక్షించారు. టపాసుల దుకాణంలో ఎటువ ంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇసుక, నీరు అగ్నిమాపక సిలిండర్లు సమకూ ర్చుకోవాలని ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా నడుచుకోవ ద్దని దుకాణ యజమానుదా రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కూడేరు మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిఐ రాజు. ఏఎస్ఐ రామానాయుడు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్లు రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం ఇఓఆర్డి మాధవరెడ్డి

నంబులపూలకుంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

చెట్లు రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని ఇఓఆర్డి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం నడింబోటి కొండ శ్రీ వైకుంఠ నారాయణ స్వామి దేవాలయం పరిసరాల ప్రాంతంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ సిబ్బంది, సచివాల సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇఓఆర్డి మాధవరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఒక చెట్టైనా నాటడం వలన కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణం రక్షించవచ్చన్నారు. ఈ చెట్లు వల్లన మానవ జీవితానికి అనేకంగా ఉపయోగ పడుతున్నాయన్నారు. అలాంటి చెట్లని నాటడం ఎంత ముఖ్యమో..రక్షించడం కూడా అంతే ముఖ్యం చెట్లు నాటుదాం ఆరోగ్యంగా ఉందాం ఒక చెట్టు మొక్క దశ నుంచి మహా వృక్షం వరకు ఆ వృక్షం మానవ జీవితానికి అనేక విధాలుగా ఉపయోగపడుతున్నాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్ నాయుడు, జూనియర్ అసిస్టెంట్ సురేష్ బాబు. స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ మనోహర్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రేమ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ బాబా. పంచాయతీ సిబ్బంది వెంకటేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## తల్లిని హత్య చేసిన కేసులో ఇద్దరు నింధితులు అరెస్టు




తల్లిని హత్య చేసిన ఇద్దరు నిందితులు

కదిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తాను అడిగిన డబ్బులు ఇవ్వలేదని, నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లిని కసాయి కొడుకు హత్య చేసిన విషయంలో కొడుకు, అతని రెండవ భార్యను అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు ఈ నెల 12న పట్టణంలోని నిజాం వలి కాలనీ, జెండా మాను వీధిలో నివాసం ఉంటున్న షేక్ ఖాసింబి అలియాజ్ షాజాది(65), షేక్ హిమామ్ సాబ్ అనే వృద్ధురాలిని ఆమె ఇంటిలోనే ఉంటున్న కొడుకు అల్లా బకాస్ అలియాజ్ బాబా ఫక్రుద్దీన్ తనకు డబ్బులు ఇవ్వలేదన్న కసితో తన రెండవ భార్య అయిన షేక్ రసూల్ బితో కలిసి హత్య చేశాడన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈరోజు (ఆదివారం) 12 గంటలకు కదిరి మున్సిపల్ పరిధిలోని రైల్వే గేట్ వద్ద అల్లా బకాస్, అతని రెండవ భార్య రసూల్‌బిని అరెస్టు చేసి వారి నుంచి దొంగిలించిన 3 తులాల బంగారు ఆభరణాలు, ఇంటికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకుని ధర్మవరం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించడంతో, అనంతపురం జైలుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

## ఎన్‌టిఏ కార్యదర్శికి ఘనసన్మానం

తనకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తనకల్లు మండల కేంద్రానికి చెందిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.శివశంకర్‌ను ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, ఉపాధ్యాయులు అనంతపురం ఎన్‌జిఒ హోంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టిఏ కార్యదర్శి శివశంకర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీఅశ్వత్థనారాయణస్వామి

పెద్దపప్పూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి ఆదివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు పంచామృతాభిషేకాలు అర్చనలు, నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచా మృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

**CHANGE OF NAME**
I, PASUPULETI MALLESWARI (OLD NAME) W/O PASUPULETI DHIRAJ SIMHA, H.NO-13/3/131-A SREENIVAS NAGAR, ANANTAPUR, ATP-DT, A.P CHANGING MY NAME FROM PASUPULETI MALLESWARI (OLD NAME) TO MYLAVARUPU MALLASWARI (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS MYLAVARUPU MALLESWARI

**CHANGE OF NAME**
I, THIRUMALI SHABBER (OLD NAME) S/O MAHABOOB PIRA H.NO-7-82A, ARE PETA, MADAKASIRA, S.S.- DT, A.P CHANGING MY NAME FROM THIRUMALI SHABBER (OLD NAME) TO THIRUMALI SHABHEER (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS THIRUMALI SHABHEER

**CHANGE OF NAME**
I, MYLAVARUPU MALLESWARAMMA (OLD NAME) W/O PASUPULETI DHIRAJ SIMHA, H.NO-13/3/131-A SREENIVAS NAGAR, ANANTAPUR, ATP-DT, A.P CHANGING MY NAME FROM MYLAVARUPU MALLESWARAMMA (OLD NAME) TO MYLAVARUPU MALLASWARI (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS MYLAVARUPU MALLESWARI

**CHANGE OF NAME**
I, THIRUMALI SAMEERA (OLD NAME) W/O THIRUMALI SHABHEER, H.NO-7-82A, ARE PETA, MADAKASIRA, S.S.-DT, A.P CHANGING MY NAME FROM THIRUMALI SAMEERA (OLD NAME) TO SYED FIRDOUSE BANU (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS SYED FIRDOUSE BANU

